క్లుప్తంగా

నీటిని పొదుపుగా వాడాలి



బాల్కొండ: ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని కేంద్ర జల జీవన్ కమిటీ సభ్యులు అన్నారు. మెండోరా మండలం దూదిగాం గ్రామంలో శనివారం కేంద్ర జల జీవన్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరిగి నీటి లభ్యతపై సర్వే నిర్వహించారు. గ్రామంలో గతంలో నీటి లభ్యత, ప్రస్తుత నీటి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీటిని పొదుపుగా విని యోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి భరత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు

ఆర్మూర్: పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి రూ.50 కోట్ల 82లక్షల టీయూఎఫ్ఐడీసీ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రద్దయిన ఈ నిధులను రాబట్టుకోవడానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ ద్వారా జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిలను సంప్రదించి సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించామన్నారు. వారు స్పందించి నిధులు మంజూరు చేశారని వివరించారు. ఈ నిధులతో పట్టణంలో పలు అభివృద్ధి పనులకు, గూండ్ల చెరువు మినీ ట్యాంక్‌బండ్ పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు.

ఇరువర్గాల మధ్య వివాదం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఐఎంఎల్ పార్టీ జెండా గద్దె నిర్మాణ విషయంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి, సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకుడు ప్రభాకర్ మధ్య వివాదం నెలకొంది. బీఆర్ఎస్ జెండా గద్దెను ఆనుకొని సీపీఐఎంఎల్ పార్టీ జెండా గద్దెను నిర్మిస్తుండటంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ ఘటన స్థలానికి చేరుకొని ఇరు పార్టీల నాయకులతో మాట్లాడి వివాదాన్ని పరిష్కరించారు. అనంతరం మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సూచించిన విధంగా సీపీఐఎంఎల్ నాయకులు గద్దెను నిర్మించుకున్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు



బోధన్: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో హెచ్చరించారు. అలాంటి వాహనాలను సీజ్ చేసి, జరిమానా విధించనున్నట్లు తెలిపారు. పట్టణ శివారులోని బోధన్-నిజామాబాద్ బైపాస్ రోడ్డులో శనివారం ఆయన మంజీర నది ప్రాంత ఇసుక క్వారీల నుంచి వచ్చే టిప్పర్లను తనిఖీ చేశారు. నిబంధనలను ఉల్లంఘించి టిప్పర్లల్లో ఓవర్ లోడ్‌తో ఇసుక రవాణా కొనసాగుతుందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సబ్ కలెక్టర్ స్పందించి తనిఖీలు చేసినట్లు తెలిసింది. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో ప్రజల్లో హర్షం



నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన గౌతంనగర్‌లో ఉన్న లింబాద్రి ఇంట్లో ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యంతో భోజనం చేశారు. ఆయన వెంట అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బల్దియాలో ఇద్దరు ఉద్యోగులకు పదోన్నతి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇద్దరు ఉద్యోగులకు ప్రమోషన్లు లభించాయి. ఈ మేరకు ప్రభుత్వం జీవో 214 విడుదల చేసింది. మల్టీజోన్-1లో 11 మందికి గ్రేడ్-2 హోదాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్‌లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఖదీర్‌పాషా, శానిటరీ విభాగంలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న లలితకు గ్రేడ్-2 అధికారులుగా ప్రమోషన్లు వచ్చాయి. వీరికి ఇంకా పోస్టులు ఖరారు కాలేదు. త్వరలో వీరు రిలీవ్ కానున్నారు.

ఆ 70ఇళ్ల పంపిణీ ఎప్పుడు?

- బాల్కొండ మండల కేంద్రంలో 170 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు 100 ఇళ్లు లబ్ధిదారులకు కేటాయింపు
- మిగిలిన వాటిని వృథాగా ఉంచిన వైనం



బాల్కొండ మండల కేంద్రంలో పంపిణీ చేయని డబుల్ బెడ్‌రూం ఇళ్లు

బాల్కొండ: మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలో పంపిణీ చేయని 70 ఇళ్ల సంగతేంటని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బాల్కొండలో ఒకే చోట 170 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించారు. అందులో 100 ఇళ్లను ఇటీవల సాధారణ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసింది. మిగిలిన 70 ఇళ్ల పంపిణీని మరిచారు. అప్పటి నుంచి 70 ఇళ్లు వృథాగ ఉన్నాయి. ఇళ్లు నిరుపయోగంగా మారడంతో కిటికీలు, తలుపులు ధ్వంసం అయ్యాయి. అలాగే నీటి సరఫరా పైప్‌లైన్లను ఆకతాయిలు పగుల గొట్టారు. ఆ ఇళ్ల పంపిణీ ఎందుకు నిలిపి వేశారో ఎవరికి అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం సుమారు 480 మంది దరఖాస్తు చేసుకున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తుదారులు కూడ అధికంగానే ఉన్నా, పంపిణీ మాత్రం జరగలేదు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి పూర్తయిన డబుల్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

ఎలాంటి ఆదేశాలు రాలేవు..

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికపై విచారణ చేపడుతున్నాం. పంపిణీపై మాత్రం ఇప్పటివరకు ఉన్నత అధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. స మస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. – శ్రీధర్, తహసీల్దార్, బాల్కొండ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



మల్లారెడ్డి చెరువు మినీ ట్యాంక్ బండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



ఆర్మూర్ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- ఆర్మూర్ పట్టణంలో పర్యటన

ఆర్మూర్: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్‌తో పాటు పెర్కిట్, మామిడిపల్లి శివార్లలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే శనివారం పర్యటించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ రాజును వెంటబెట్టుకొని ఆయా వార్డుల పరిధిలోని కాలనీల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని మల్లారెడ్డి చెరువులో మురికినీరు చేరి కలుషితం కావడం వల్ల చేపలు చనిపోవడంతోపాటు బోరు బావుల్లో సైతం మురికి నీరు వస్తున్నాయని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. చెరువును కాలుష్యం నుంచి రక్షించాలని కోరారు. అలాగే కాలనీల్లో బీటీ రోడ్లు, సీసీ డ్రైనేజీలను నిర్మించాలని, స్లాటర్ హౌజ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అనంతరం పెర్కిట్ శివారులోని చెరువు కట్టపై నిర్మించిన మినీ ట్యాంక్‌బండ్‌ను పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసారు. బీజేపీ నాయకులు కంచెట్టి గంగాధర్, కలిగోట గంగాధర్, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, పాలెపు రాజు, బాలు, ఆకుల శ్రీనివాస్ , పాల్కం వేణు, సుమన్, ప్రశాంత్ ఉన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి



ఆర్మూర్‌లో వాల్ పెయింటింగ్ వేస్తున్న నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఈమేరకు శనివారం ఆయన పట్టణంలోని పలు చోట్ల సభకు సంబంధించిన వాల్ పెయింటింగ్ వేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మేధావులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పూజా నరేందర్, పోలా సుధాకర్, రాము, గిరీష్, శ్రీకర్, ఆనంద్ పాల్గొన్నారు.

నేడు బోధన్‌లో సన్నాహక సమావేశం

బోధన్: బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఆదివారం ఆచన్‌పల్లిలోని అప్పా ఫంక్షన్‌హాల్‌లో బోధన్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు, ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరుకానున్నట్లు వారు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

జేఈఈ ఫలితాల్లో ప్రతిభ



సంకీర్త్



శ్రీనిక్



కళ్లెం వివేక్ రెడ్డి


బోధన్: ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కాలేవార్ లక్ష్మి నారాయణ కుమారుడు సంకీర్త్ ప్రతిభ చాటారు. ఆలిండియా స్థాయిలో 4వేల ర్యాంక్ సాధించాడని గ్రామస్తులు శనివారం తెలిపారు. ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడని పేర్కొన్నారు.

రుద్రూర్: జేఈఈ మెయిన్స్‌లో రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన చిదుర శ్రీనిక్ ఆలిండియా 3,754 ర్యాంకు సాధించాడు. మండల కేంద్రంలోని క్లాత్ స్టోర్ వ్యాపారస్తుడైన చిదుర హరిరాం, కవిత దంపతుల కుమారుడు చిదుర శ్రీనిక్. నవోదయలో పదో తరగతి చదివి 92.6 శాతం మార్కులు సాధించిన శ్రీనిక్.. ప్రస్తుతం జేఈఈలో ఉత్తమ ర్యాంకు సాధించడంపై స్థానికులు అభినందించారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ ఫలితాల్లో సత్తా చాటినట్లు కళాశాల యాజమాన్యం శనివారం తెలిపింది. ఆలూర్‌కు చెందిన కళ్లెం వివేకొరెడ్డి జేఈఈ మేయిన్స్‌లో 98.09 పర్సంటైల్ సాధించ గా, ఎం గంగప్రసన్న, ఏ రాజేందర్, బీ అజయ్ కుమార్, ఎం పవన్ జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు.

సంక్షిప్తం

భగవద్దర్శన్ పుస్తకావిష్కరణ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జగన్నాథ స్వామి ఆలయంలో శనివారం ముంబై ఇస్కాన్ ప్రముఖ సేవాదాసు వైష్ణవ హంగ్రీ ప్రభుజీ, సిరిసిల్ల ఇస్కాన్ రాసానంద ప్రియదాస్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు 'భగవద్దర్శన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకం ప్రతి ఇంట్లో ఉండాలని, భగవద్గీత, భాగవతం, రామాయణం వంటి గ్రంథాల్లోని ప్రామాణిక విషయాలను సులభంగా అర్థమయ్యే రీతిలో ఈ పుస్తకంలో వివరించినట్లు తెలిపారు.

పాఠశాలకు కుర్చీలు, బెల్ వితరణ



బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శనివారం 1985–86 బ్యాచ్ విద్యార్థులు కుర్చీలు, ఎలక్ట్రికల్ బెల్‌ను అందించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులను ఎంఈవో రాజేశ్వర్ అభినందించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బాల్కొండ: మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు వెంకటేశ్, చిట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన విజయ్ అనారోగ్యంతో బాధపడుతుంటడంతో శనివారం తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఆ నగదును శనివారం పార్టీ నాయకులు అందజేశారు. అర్వింద్, ఇమ్రాన్, సంజీవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఏర్గట్ల మండలంలో..



మోర్తాడ్: ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్‌లో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

హిందువులపై దాడులు అమానుషం



నిరసన తెలుపుతున్న నాయకులు

నిజామాబాద్ రూరల్: పశ్చిమబెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషమని వీహెచ్‌పీ విభాగ్ ప్రముఖ్ తమ్మల కృష్ణ అన్నారు. శనివారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద విశ్వ హిందూ పరిషత్ బజరంగ్‌దళ్ ఇందూరు జిల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తమ్మల కృష్ణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో దేశంలో అందరికి సమాన హక్కులు ఉంటాయన్నారు. పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కలెక్టర్ కార్యాలయంలోని ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఠాకూర్, గాజుల దయానంద్, దాత్రిక రమేశ్, నాంపల్లి శేఖర్, పాతూరి మహేశ్, కొడిమల శ్రీనివాస్, నీకేశ్, సుధీర్, అఖిల్, రాజు, బంజా రమేశ్, శ్యాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సంపూర్ణ ఆరోగ్యమే పోషణ్ పక్వాడా లక్ష్యం'





అంకాపూర్‌లో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది.. చిక్కడపల్లిలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న అధికారులు

బోధన్: బాలింతలు, గర్భిణులు, చిన్నారులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే పోషణ్ పక్వాడా ప్రధాన లక్ష్యమని సీడీపీవో పద్మ అన్నారు. బోధన్‌లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీస్‌లో శనివారం రాకాసీపేట సెక్టార్‌స్థాయి అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలకు పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. సీడీపీవో పద్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ అంశాల ప్రాధాన్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మెడికల్ ఆఫీసర్ విఠల్ రాజు, ఐసీడీఎస్ అర్బన్ సూపర్‌వైజర్ రాధిక రాథోడ్ ,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్‌తోపాటు పట్టణంలో శనివారం పోషణ పక్షంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. సీడీపీవో భార్గవి, సూపర్‌వైజర్ వల్లి, టీచర్లు కరుణశ్రీ, తార, జగదాంబ, శిరీష, జయలక్ష్మి, జయసుధ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: మండలంలోని చిక్కడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. టీచర్లు స్వప్న, చంద్రకళ, ఆరోగ్య కార్యకర్తలు, పేరెంట్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

వర్ని: మోస్రా మండల కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతం నిర్వహించారు. సీడీపీవో పద్మజ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో నాగనాథ్, ఏపీఎం ముఖీమ్, కార్యదర్శి శ్రావణ్, సూపర్‌వైజర్ సుమలత పాల్గొన్నారు.



బోధన్‌లో మాట్లాడుతున్న సీడీపీవో పద్మ



మోస్రా మండల కేంద్రంలో..

ఆధ్యాత్మికం..

నేటినుంచి శివనామ సప్తాహం ప్రారంభం

బోధన్: పట్టణంలోని ఏకచక్రేశ్వరాలయం ప్రాంగణంలో వీరశైవ సమాజ్ (వీరశైవ లింగాయత్, జంగమ సమాజ్ ఉమ్మడిగా) బోధన్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి అఖండ శివనామ సప్తాహం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వీరశైవుల గురువులు కోటగిరి మండలంలోని సుంకిని గ్రామానికి చెందిన సిద్ధిలింగేశ్వర మహారాజ్, మావంది గ్రామానికి చెందిన మల్లికార్జున స్వామి జ్యోతిప్రజ్వలన, కలశ పూజ చేసి సప్తాహం ప్రారంభించనున్నారు. పలువురు మహారాష్ట్ర ప్రాంత మఠాధిపతులు సప్తాహం కార్యక్రమాలకు విచ్చేసి భక్తుల నుద్దేశించి ప్రవచనాలు చేయనున్నారని వివరించారు. వారం రోజులపాటు సాగే సప్తాహం కార్యక్రమాల్లో శివనామ పరాయణం, పరమ రహస్య గ్రంథపారాయణం, మఠాధిపతులు ప్రవచనాలు చేయనున్నారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సమాచారం..

22న భూ భారతిపై అవగాహన సదస్సు

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22న భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ముప్కాల్ తహసీల్దార్ గజానన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సమక్షంలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. భూ యజమానులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అలాగే అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు బాల్కొండలోని ఎంకే ఫంక్షన్‌హాల్‌లో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బాల్కొండ తహసీల్దార్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్ర మానికి భూ యజమానులు సకాలంలో హాజర కావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



అంక్సాపూర్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



కమ్మర్‌పల్లిలో..

వేల్పూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వేల్పూర్ మండలం అంక్సాపూర్ హైస్కూలు ఉపాధ్యాయులు అన్నారు. గ్రామంలో శనివారం వారు ఇంటింటికీ తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను తెలిపేవిధంగా కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు.

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంతోపాటు కోనాపూర్‌లో శనివారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు ఇంటింకీ వెళ్లి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రచారం చేశారు. బడుల్లో ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెచ్‌ఎంలు రాజేశ్వర్, రామ్‌ప్రసాద్, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

రుద్రూర్: పోతంగల్ మండలం జల్లాపల్లి ఆబాధిలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించి గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన పూల్‌సింగ్ అనే రైతు పశువుల మేత కోసం గడ్డిని సేకరించి రేకుల షెడ్డులో ఉంచాడు. ప్రమాదవశాత్తు గడ్డివామునకు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే ఫైరింజన్‌కు సమాచారం అందించగా, అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు.

సినిమాలు

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 మ్యాడ్‌స్క్వేర్(తెలుగు)-11.10, 7.45 -మధురం-1.55

జాక్(తెలుగు)-4.50-డియర్ ఉమ-10.30

స్క్రీన్-2 ఓదెల-2-10.00, 1.05, 4.10, 7.15, 10.20

స్క్రీన్-3 జాక్(తెలుగు)-11.15, 8.40

మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-2.10, 5.10

స్క్రీన్-4 అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి-10.30, 1.30, 4.30, 7.30,10.30



మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	96,400	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	88,985		

– నిజామాబాద్ బిజినెస్

సూచిక బోర్డును సరిచేయరూ!



బాల్కొండ: మెండోరా మండలం కోడిచర్ల గ్రామంలో రోడ్డు పక్కన ఆర్‌అండ్‌బీ శాఖ ఏ ర్పాటు చేసిన సూచిక బోర్డును ఇటీవల గు ర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో నేలకొరిగింది. బోర్డును సరిచేయుటకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లే దు. గ్రామాల రోడ్ల గుర్తింపు కోసం బోర్డును ఏర్పాటు చేయగా, నేలకొరగడంతో రోడ్ల వి వరాలు తెలియక వాహనదారులు ఇబ్బంది లు పడాల్సివస్తోంది. ఇప్పటికైనా అధికారు లు స్పందించి వెంటనే బోర్డును సరి చేయా లని వాహనదారులు కోరుతున్నారు.